APTEL /26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి.....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 189 సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 ఆదివారం 30 ఆగస్టు 2026 వెల : 05/-

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం..

# రాష్ట్ర వ్యాప్తంగా 'సంజీవని' అమలు

- అల్లూరి జిల్లాలో ఆరోగ్య రథాలను ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' కార్యక్రమం అమలుకు నిర్ణయం
- మారుమూల ప్రాంతాల్లో కనెక్టివిటీ కోసం సెల్ టవర్ల ఏర్పాటు
- ప్రతి కుటుంబానికి నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం



అమరావతి, ఆగస్టు 29 : రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఒక పటిష్ఠమైన వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో 'సంజీవని' కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అరకులోయ మండలం గన్నెలలో ఆయన పర్యటించి, పలు 'ఆరోగ్య రథాల'ను జెండాఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాల్లోని ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. కొండ ప్రాంతాల్లోని ప్రజలు వైద్యం కోసం కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సిన దుస్థితి ఉండకూడదన్నదే తన సంకల్పమనిఉద్ఘాటించారు. ఈ సమస్యను అధిగమించేందుకే 'సంజీవని' కార్యక్రమాన్ని రూపొందించామని, దీనిని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రతికుటుంబానికీనాణ్యమైన వైద్యంఅందించడమే ప్రభుత్వధ్యేయమని వివరించారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు యోగా,ధ్యానం వంటి కార్యక్రమాలను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.ఆరోగ్యసేవలతో పాటు కనెక్టివిటీకి కూడా తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యను

2లో

## మధ్య ఆసియాపై

# భారత్ ఫోకస్..

## మోదీ కీలక పర్యటన

ఆగస్టు 29 : మధ్య ఆసియాలో భారత్ వ్యూహాత్మక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాలుగు రోజుల పర్యటనకు శనివారం శ్రీకారం చుట్టనున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లలో ఆయన పర్యటించనున్నారు. తొలుత తాష్కెంట్ చేరుకోనున్న మోదీ.. ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షవ్‌కత్ మిర్జియోయెవ్‌తో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించనున్నారు. అనంతరం బిష్కెక్‌లో జరిగే షాంఘై సహకార సంస్థ(ఎస్‌సీఓ) 26వ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొననున్నారు. మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడమిది నాలుగోసారి. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడమే



లక్ష్యంగా ఈ చర్చలు సాగనున్నాయి. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ అనుసంధానం, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలపై ఇరుదేశాల నేతలు సమీక్షించనున్నారు. భారత్ 'వికసిత్ భారత్ 2047', ఉజ్బెకిస్థాన్ 'ఉజ్బెకిస్థాన్-2030' అభివృద్ధి లక్ష్యాల మధ్య సమన్వయానికి ఉన్న అవకాశాలపైనా చర్చించనున్నారు.

2లో



# తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటాలి

మాచర్ల : ఆర్ సి ఇంచార్జి 29 నేటి; శుభోదయ

మాచర్ల: తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. ఆంగ్ల భాషపై పట్టు సాధించినప్పటికీ, అమ్మలాంటి మాతృభాష తెలుగు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. శనివారం మాచర్లలోని శ్రీ సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ జక్కా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ, ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు ఎందరో శ్రీ సత్యసాయి విద్యావిహార్ పాఠశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై



ప్రసంగించారు. కవులు, రచయితలు తెలుగు భాషలో విశేషమైన ప్రయోగాలు చేసి సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని అన్నారు. నన్నయ్య, శ్రీశ్రీ, గురజాడ, గుర్రం జాషువా వంటి మహనీయులు తెలుగు సాహిత్యాన్ని సామాన్య ప్రజలకు చేరువ చేశారని కొనియాడారు. తెలుగు ప్రముఖ కవులు, రచయితలు చేసిన విశిష్ట కృషి కారణంగానే తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు లభించిందని పేర్కొన్నారు. మాతృభాష అభివృద్ధి కోసం గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఇతర భాషలపై అవగాహన



పెంపొందించుకోవడం అవసరమే అయినప్పటికీ, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. కార్యక్రమానికి ముందు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలవమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ ప్రముఖులు మాజీ మంత్రి డొక్కా మాణ

## నూతన గృహప్రవేశ వేడుక లో పాల్గొన్న కసిరెడ్డి వెంకట శివారెడ్డి



గాలివీడు ఆగస్టు 30 : గాలివీడు మండలం పెదకొంటి కొత్తపల్లె కు చెందిన టిడిపి కార్యకర్త స్టాంపుల రమణారెడ్డి శనివారం నూతన గృహప్రవేశ ఆహ్వానం మేరకు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కసిరెడ్డి వెంకట శివారెడ్డి పాల్గొన్నారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన రమణారెడ్డి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలగాలని మనసారా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా శ్రావణమాసం మూడో వారం సందర్భంగా మండలంలోని వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అరవీడు గ్రామం పెద్ద చెరువు సమీపంలో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో, గాలివీడు పెద్దూరులో ని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని వేషధారణ, చిత్రలేఖన పోటీలు




ఒంగోలు, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: సంస్కార భారతి ఒంగోలు మహానగర్ ఆధ్వర్యంలో ఈ నెల 30న (ఆదివారం) చిన్నారులకు 'బాలగోకులం' పేరిట శ్రీకృష్ణుని వేషధారణ మరియు వర్ణ చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అంజయ్య రోడ్డులోని ఆంధ్ర కేసరి విద్యా కేంద్రంలో ఈ వేడుకలు జరగనున్నాయి. ?పోటీల వివరాలు: ?చిత్రలేఖన పోటీలు (ఉదయం 9:00 గంటలకు): ?నర్సరీ, 2 నుండి 5వ తరగతి, మరియు 6 నుండి 9వ తరగతి విద్యార్థులకు మూడు వేర్వేరు విభాగాలలో శ్రీకృష్ణుని వర్ణ చిత్ర పోటీలు ఉంటాయి. ?బాలకృష్ణుని వేషధారణ పోటీలు (సాయంత్రం 5:00 గంటల నుండి): ?జూనియర్స్ (0 – 3 సంవత్సరాలు): బాలకృష్ణుని వేషధారణ ప్రదర్శన. ?సీనియర్స్ (4 – 7 సంవత్సరాలు): కృష్ణుని వేషధారణతో పాటు ఒక శ్లోకం లేదా సూక్తి చెప్పాల్సి ఉంటుంది. ?ప్రత్యేక విభాగం (యశోద -- కృష్ణ): అమ్మ యశోదగా, చిన్నారి శ్రీకృష్ణుడిగా కలసి పాల్గొనే ప్రత్యేక వేషధారణ ప్రదర్శన. ?పోటీలలో పాల్గొన్న చిన్నారులందరికీ ప్రశంసా పత్రాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక జ్ఞాపికలు అందజేయనున్నారు. ?ఇతర వివరాలుశ్రీకృష్ణుని వర్ణ చిత్ర పోటీలు ఉంటాయి. ?బాలకృష్ణుని వేషధారణ పోటీలు (సాయంత్రం 5:00 గంటల నుండి): ?జూనియర్స్ (0 – 3 సంవత్సరాలు): బాలకృష్ణుని వేషధారణ ప్రదర్శన. ?సీనియర్స్ (4 – 7 సంవత్సరాలు): కృష్ణుని వేషధారణతో పాటు ఒక శ్లోకం లేదా సూక్తి చెప్పాల్సి ఉంటుంది. ?ప్రత్యేక విభాగం (యశోద -- కృష్ణ): అమ్మ యశోదగా, చిన్నారి శ్రీకృష్ణుడిగా కలసి పాల్గొనే ప్రత్యేక వేషధారణ ప్రదర్శన. ?పోటీలలో పాల్గొన్న చిన్నారులందరికీ ప్రశంసా పత్రాలు, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక జ్ఞాపికలు, పేర్ల నమోదు కోసం 8106998518, 9848605205, 9440565280 ఫోన్ నంబర్లలో సంప్రదించగలరు.

## గండిమడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



గాలివీడు ఆగస్టు 30 : గాలివీడు మండలం వెలిగల్లు జలాశయం సమీపంలో ఉన్న ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం గండి మడుగు ఉమామహేశ్వర స్వామి ఆలయంలో మూడవ శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని చుట్టుపక్కల గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులచే గొప్ప అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుడి చైర్మన్ చిన్నకోట్ల శ్రీనివాసులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తాదులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన డాక్టర్ దగ్గుబాటి నవీన్

రాజంపేట.ఆగస్టు.29: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో శనివారం విజయవాడ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేటకు చెందిన ప్రముఖ దంత వైద్యులు, టిడిపి యువ నాయకులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ చైర్మన్ స్థానానికి తాను పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నానని సీఎం చంద్రబాబుకు వివరిస్తూ వినతి పత్రం అందజే చేసినట్లు ఒక ప్రకటనలో దంత వైద్యులు నవీన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను, తన కుటుంబీకులందరూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఇటీవల మన కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. అంతేకాక అనాధలను ఆదుకోవడం,వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించడం, పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనడం, సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొంటూ పట్టణంలో ఇంటింటా పరిచయం కలిగి ఉన్నానని ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేటకు చెందిన ప్రముఖ దంత వైద్యులు, టిడిపి యువ నాయకులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ చైర్మన్ స్థానానికి తాను పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నానని సీఎం చంద్రబాబుకు వివరిస్తూ వినతి పత్రం అందజే చేసినట్లు ఒక ప్రకటనలో దంత వైద్యులు నవీన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను, తన కుటుంబీకులందరూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తలుగా, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా



పాల్గొంటూ పార్టీ అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్నామన్నారు. ఇటీవల మన కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నామన్నారు. కలిగి ఉన్నానని ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేటకు చెందిన ప్రముఖ దంత వైద్యులు, టిడిపి యువ నాయకులు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజంపేట మున్సిపల్ చైర్మన్ స్థానానికి తాను పోటీ చేయడానికి ఆసక్తిగా ఉన్నానని కల్పిస్తే సునాయాసంగా గెలుస్తానని, ఈ విషయం సానుకూలంగా పరిశీలించాలని సీఎంకు విన్నవించడం తో సీఎం సాను కూలంగా స్పందించారని తెలిపారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలి



లక్కిరెడ్డిపల్లి ఆగస్టు29 : మండలంలోని బిసి,వేదిక ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మండల బీసీ నాయకుడు విజయభాస్కర్ మాట్లాడుతూ ఒకప్పటి సంస్కృతం, గ్రాంధీకం, భాషలను ఈ కార్యక్రమంలో మండల బీసీ నాయకుడు విజయభాస్కర్, రెడ్డి కృష్ణ, భాస్కర్ నాయుడు, బసయ్య, నారాయణరెడ్డి,బాబు, నారాయణ, చంద్రయ్య మొదలగు వారు పాల్గొన్నారు.

## మధ్య ఆసియాపై భారత్ ఫోకస్.. మోదీ కీలక పర్యటన

కాగా.. మధ్య ఆసియాలో భారత్‌కు ఉజ్బెకిస్థాన్ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. వాణిజ్యం, ఇంధనం, ఆరోగ్యం, ఔషధాలు, వ్యవసాయం, రసాయనాలు, యంత్ర పరికరాలు తదితర రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆ దేశ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. ఈ పర్యటనలో భాగంగా తాష్కెంట్‌లోని లాల్ బహదూర్ శాస్త్రి స్మారకాన్ని, మహాత్మా గాంధీ కేంద్రాన్ని మోదీ సందర్శించనున్నారు. ఆ తర్వాత కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌కు వెళ్లనున్నారు. ఆగస్టు 31, సెప్టెంబరు 1న జరిగే ఎస్‌సీఓ సదస్సులో ఆయన ప్రసంగించనున్నారు. భద్రత, అనుసంధానం, అవకాశాలు అనే మూడు అంశాలను భారత్ కీలకంగా ప్రస్తావించనున్నారు.

## ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం.. రాష్ట్రవ్యాప్తంగా 'సంజీవని' అమలు

పరిష్కరించేందుకు సెల్ టవర్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలోనే అల్లూరి సీతారామరాజు ఈ ప్రాంత గిరిజనులకు ఆయుర్వేద వైద్యం అందించారని గుర్తుచేశారు. ఆ మహనీయుడిని నిత్యం స్మరించుకునేందుకే భోగాపురంలో కొత్తగా నిర్మించిన అంతర్జాతీయ విమానాశ్రయానికి 'అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం' అని నామకరణం చేసినట్లు వెల్లడించారు. గిరిజన బిడ్డలు థింసా నృత్యంతో గిన్నీస్ వరల్డ్ రికార్డు సృష్టించడంపై ఆయన హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# విద్యార్థుల్లో శారీరక మానసిక ఆరోగ్యంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఆర్.బి. గణేశ్వర్





మెదక్, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల ప్రాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు, మెదక్ జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ, బాలల సంరక్షణ అధికారుల (ప్రభుత్వ ఉపాధ్యాయులు నామినేట్ చేసిన) కొరకు నల్సా (పిల్లలకు బాలల స్నేహపూర్వక న్యాయ సేవలు) పథకం, 2024 పై ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని 29-08-2026 తేదీన ఉదయం 10:00 గంటలకు మెదక్‌లోని హవేలీ ఘన్‌పూర్‌లోని డైట్ కళాశాలలో చైర్‌పర్సన్ - కమ్ - ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, జిల్లా న్యాయ సేవల అథారిటీ, మెదక్ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డా. ఆర్.బి. గణేశ్వర్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని మాట్లాడారు. డ్రగ్ దుర్వినియోగం, ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక, శారీరక ఆరోగ్యం, విద్యార్థులలో లింగ సమానత్వ ప్రవర్తనను అభివృద్ధి చేయడం పిల్లల రక్షణ అధికారుల పాత్రపై డా.గణేశ్వర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి మాట్లాడారు. విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడటం వల్ల వారి శారీరక, మానసిక ఆరోగ్యం దెబ్బతిని ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుంది. జ్ఞాపకశక్తి తగ్గడం, చదువుపై ఏకాగ్రత లేకపోవడం, తరగతులకు హాజరు కాకపోవడం, పరీక్షల్లో తక్కువ మార్కులు రావడం, చదువు మధ్యలోనే ఆగిపోవడం, నిరాశ, నిస్పృహలు పెరగడం, శారీరక పరిస్థితి మరింత దిగజారడం, ఆకలి వుడకపోవడం, నిరంతరం మత్తులో వుండడం, గుండె, ఊపిరితిత్తులు, కాలేయం వంటి కీలక అవయవాలు తీవ్రంగా దెబ్బతినడం, నిరాశ , ఆందోళన, ప్రవర్తనలో విపరీతమైన మార్పులు రావడం, రోగనిరోధక శక్తి క్షీణించడం,శరీరం బలహీనపడి వివిధ రకాల వ్యాధుల బారిన పడడం, సామాజిక, వ్యక్తిగత నష్టాలు కుటుంబ సంబంధాలు దెబ్బతినడం, గొడవలు, నేరాలు పెరగడం, అసాంఘిక కార్యకలాపాలలో ఇరుక్కోవడం జరుగుతుందని, విద్యార్థులలో అవగాహన పెంచడం చాలా ముఖ్యమైన విషయం. పాఠశాలలు, కాలేజీలలో డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పించాలి. ద్వారా నిపుణులైన డాక్టర్లచే సేవలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు చదువులకు దూరం కావద్దని, మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలని, మంచి పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రశాంతంగా నిద్ర పోవాలని, ప్రతి విషయానికి భయపడవద్దు, టెన్షన్ పెట్టుకోవద్దు, యోగ, మెడిటేషన్ , క్రీడలకు సమయం కేటాయించాలని, స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని, ఆరోగ్యవంతమైన విద్యార్థులు దేశానికి వరమని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ సమావేశంలో తెలిపారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం







చింతూరు, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు శాఖ విభాగం ఆధ్వర్యంలో శనివారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.మణిమాల గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగు భాషకు,సరళత,సమానత్వం, ప్రజల నాడీకి దగ్గరగా ఉండేలా చేసిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి పంతులుగారు అని, పండితులకే పరిమితమైన గ్రాంథిక భాషను కాదని, సామాన్యులు మాట్లాడే వాడుక భాషను సాహిత్యానికి, చదువుకు అనుకూలంగా మార్చాలని ఆయన పోరాడారన్నారు. గిడుగు రామ్మూర్తి చేసిన కృషి వల్ల చదువు అందరికీ సులభంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర దేశంలో వ్యవహారకభాషా భాషానిర్మాతల్లో ముఖ్యుడని,ఉపాధ్యాయుడు, చరిత్ర, శాసన పరిశోధకుడు, వక్త, విద్యావేత్తని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, పాటల పోటీలు నిర్వహించి, ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ వై.పద్మ, డాక్టర్ జి.రఘూన్సీ, ఆర్ మౌనిక, జి.సాయికుమార్ బి. శ్రీనివాసరావు, కె.కీర్తి, ఆర్.కిరణ్మయి, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# వైభవోపేతంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విజయవాడ, ఆగష్టు 29 నేటి శుభోదయ : శ్రీ దుర్గా మల్లేశ్వర సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.వి. దుర్గావతి అధ్యక్షతన "కవయిత్రీ విజయం" రూపక సాహితీ సదస్సు నిర్వహించారు. "కవయిత్రీ విజయం" అనే రూపకాన్ని రచించినది, నిర్వహించి జాతీయ స్థాయి ఉత్తమ రచయిత్రీ అవార్డు గ్రహీత మందరపు హైమవతి ఈ రూపకంలోని పాత్రలన్నీ భావోద్వేగాలతో, ఆదర్శ భావాలతో, సమస్యా పరిష్కారాలతో పోషింపబడ్డాయి. మొత్తంగా శ్రీవాద కవయిత్రులను పరిచయం చేశారు. ప్రతీ పాత్రనూ ఎంతో రసవంతంగా జీవింపజేయడం జరిగింది.

ఈ రూపకంలోని పాత్రలు – పాత్రధారులు

చావలి బంగారమ్మ – ఆలపాటిసత్యవతి,

వాణి రంగారావు– శ్రీమతి.పాటిబండ్ల కవిత,

పుట్ల హేమలత – డాక్టర్ ఓలేటి ఉమాసరస్వతి

కొండపల్లి కోటీశ్వరమ్మ – కర్రి రాధాకృష్ణ,

సావిత్రి –శ్రీమతి పంచాగ్నుల కృష్ణవేణి,

శివలంక రాజేశ్వరీ దేవి – చింతలూరు ఉమాదేవి,

రేవతి దేవి – యామినీ కృష్ణ బండ్లమూడి వీరు ఈ రూపకం ద్వారా స్త్రీవాద రచయిత్రుల రచనల్లో స్త్రీ స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం,హక్కులు ప్రధానంగా కనిపింపజేశారు. "స్త్రీ కేవలం కుటుంబానికే పరిమితమైన వ్యక్తిగా కాకుండా, తన స్వంత ఆలోచనలు, అభిప్రాయాలు, ఆశయాలు కలిగిన వ్యక్తిగా గుర్తించాలి అని కోరారు. స్త్రీకి పురుషుడితో సమానమైన హక్కులు, అవకాశాలు కల్పించాలని, స్త్రీ తన జీవితంపై స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కలిగి ఉండాలని,స్త్రీపై జరిగే వివక్ష,అణచివేత,హింస తొలగాలని,విద్యా ఉద్యోగం సామాజిక రంగాల్లో స్త్రీకి సమాన అవకాశాలు ఉండాలని,స్త్రీ తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ స్వతంత్రంగా ఎదగాలని, స్త్రీ బలహీనురాలు కాదని, ఆమెకు స్వేచ్ఛ సమానత్వం పురుషులతో సమాన



గౌరవం అవసరం అనే సందేశాన్ని ఈ రూపకం ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. ఆద్యంతం అత్యంత ఆసక్తికరంగా జరిగిన తెలుగు భాషా దినోత్సవ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి. దుర్గావతి , తెలుగు విభాగాధిపతి డా. కె. సరళ, తెలుగు విభాగాధ్యాపకులు

డాక్టర్ ఐ. మంజుల, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# డా. రమేష్ కృష్ణకు తెలుగుభాషా పురస్కారం

### - "బహు సాహిత్య ప్రావీణ్యులకు భేషైన సత్కారం' అంటూ పలువురి అభినందన



ఒంగోలు, విజయవాడ, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్కృత మరియు తెలుగు అకాడమీ వారు విజయవాడలో ఘనంగా నిర్వహించిన మాతృభాషా దినోత్సవ వేడుకలలో రాష్ట్ర స్థాయిలో ఎన్నిక చేసిన వివిధ రంగాలలో నిష్ణాతులలో ఒంగోలుకు చెందిన డా. రామచంద్రుని రమేష్ "కృష్ణ" అనువాద సాహిత్యంలో విశిష్ట సత్కారం పొందారు. వీరు సాహిత్య, నృత్య, ప్రవచన రంగాలలో ప్రసిద్ధులైన ఆధ్యాత్మిక వక్త, ఉపాధ్యాయులు, సాహితీవేత్త మరియు కళాభిమానులు. గత 42 సంవత్సరాలుగా అనేక గ్రంథాలు రచించారు. వారి సాహిత్యాంశాలు భక్తి నివేదన, సప్తగిరి, గోవిందం, భక్తి తదితర పత్రికల్లో ప్రచురితమయ్యాయి. "కాలజ్ఞాన సుధ'' పత్రికకు గౌరవ సంపాదకులుగా వ్యవహరించారు. రచించారు. వాటిలో కొన్ని పాల్గొని మాతృభాషా ఔన్నత్యం "కాలజ్ఞాన సుధ" పత్రికకు గౌరవ సంపాదకులుగా వ్యవహరించారు. రచించారు. వాటిలో కొన్నిపై తమ సందేశాలు తెలియజేసారు

# గుడ్లవల్లేరు మండలంలో రూ.4.17 కోట్ల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### -గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తం -సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మారుమూల గ్రామాలకు రోడ్లు -ప్రజల మంచి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి



గుడ్లవల్లేరు, ఆగస్టు 29 నేటి శుభోదయ: గుడ్లవల్లేరు మండలంలో సాస్కి నిధులతో రూ.4.17 కోట్లతో చేపట్టిన పలు రోడ్ల అభివృద్ధి పనులకు గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శ్రీకారం చుట్టారు. కూటమి నాయకులతో కలిసి ఆయా గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. విన్నకోట, కట్టవాని చెరువు గ్రామాల్లో ఇప్పటికే రూ.74 లక్షల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం కాగా... తాజాగా పోలిమెట్ల నుంచి పెంజంద్ర వరకు రూ.1.10 కోట్లతో, కౌతవరం నుంచి చేవెంద్ర వరకు రూ.1.80 కోట్లతో, గాదెపూడి ఎం.ఎన్.కే రహదారికి రూ.57 లక్షలతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు. గ్రామాల పర్యటనల్లో ప్రజలు తెలిపిన రోడ్ల సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంపై ఎమ్మెల్యే రాముకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ ,మార్కెట్ యార్డ్ చైర్మన్ పొట్లూరి రవి, మండల టిడిపి అధ్యక్షుడు పోలవరపు వెంకటరావు, టిడిపి నాయకులు వల్లభనేని వెంకట్రావు, చేకూరు జగన్మోహనరావు,కొడాలి రామరాజు, శ్రీ కొండలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ ఈడే మోహన్, గోవాడ శివ, అబ్దుల్ సత్తార్,తూము పద్మజ,పామర్తి సత్తిబాబు, గాదెపూడి నాయకులు రవి, పార్థసారథి,వెంకటేశ్వరరావు సుబ్బారావు, బి. ఏడుకొండలు,నత్త నాగరాజు, పాగోలు భగవన్నారాయణ, కన్య భాస్కరరావు, జనార్దన్ రావు, కౌతవరం గ్రామ నాయకులు మల్లిపెద్ది సుబ్రమణ్యం, యోగేంద్ర, కంచర్ల ప్రకాష్, మద్దాల జోజీ, చిట్టి వీరరాజు, ఈడే కృష్ణ రావు, యార్లగడ్డ వెంకన్న, పోతరాజు, పిచ్చి ఈశ్వరరావు, సత్యనారాయణ, శేఖర్ బాబు, తూము శంకర్ రావు, సహకారంతో నియోజకవర్గంలో ఇప్పటికే పలు రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామనినిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంపై ఎమ్మెల్యే రాముకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి కార్యక్రమాల్లో గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత తెలిపారు. పోలిమెట్ల నాయకులు అట్లూరి శ్రీరామచంద్ర ప్రసాద్, అట్లూరి గోపాలకృష్ణ, కలపాలి వెంకటేశ్వరరావు, కాటూరి శ్రీనివాసరావు, అట్లూరి వెంకటేశ్వరరావు, కూటమి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగు తల్లి, ఎర్రన, జాషువా విగ్రహాలకు పూలమాలలు వేసి నీరాజనాలు అర్పించిన ‘కళామిత్రమండలి’





ఒంగోలు, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: మాతృభాషా ప్రాశస్త్యాన్ని చాటిచెబుతూ ఒంగోలు నగరంలో ‘కళామిత్రమండలి’ (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ?ఉదయం 10 గంటలకు సంస్థ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు నిర్వహణలో కర్నూల్ రోడ్డు జంక్షన్‌లోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నీరాజనాలు సమర్పించారు. అనంతరం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో ఉన్న మహాకవి ఎర్రన, నవయుగ కవిచక్రవర్తి గుర్రం జాషువా విగ్రహాలకు నివాళులు అర్పించారు. ?మాతృభాషలోనే పునాది బలపడాలి: వక్తలు ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ... తెలుగు భాషా గొప్పదనాన్ని, దాని ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలకు పాఠశాల స్థాయిలో మాతృభాషలోనే బోధన సాగితేనే వారి మేధోవికాసం మెరుగవుతుందని, ప్రాథమిక విద్య స్వభాషలో పూర్తి చేసిన తర్వాత వారు ఎన్ని ఇతర భాషలనైనా సులభంగా నేర్చుకోగలరని స్పష్టం చేశారు. ?ఈ కార్యక్రమంలో నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా. నాగభైరవ ఆదినారాయణ, ‘నరసం’ గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. సంతోష్, ‘నరసం’ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, తమ్మిశెట్టి రమాదేవి, పరాంకుశం కృష్ణవేణి, కుర్రా ప్రసాద్ బాబు, మిడసల మల్లిఖార్జునరావు, గుంటూరు సత్యనారాయణ, యు.వి. రత్నం, ఐ. నరసింహారావులతో పాటు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై శాస్త్రోక్తంగా ముగిసిన పవిత్రోత్సవాలు.

### అత్యంత వైభవంగా మహా పూర్ణాహుతి, పవిత్ర మార్జనము.



విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– విజయవాడ ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో మూడు రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్న ‘శ్రీ పరాభవ నామ సంవత్సర వార్షిక పవిత్రోత్సవాలు’ శనివారం నాటితో శాస్త్రోక్తంగా, వైభవంగా ముగిశాయి. ?ముగింపు రోజైన శనివారం ఉదయం 9:30 గంటలకు కొండపై ఉన్న పాత యాగశాలలో ప్రధాన అర్చకులు, స్థానాచార్యులు, వేద పండితుల ఆధ్వర్యంలో పవిత్రోత్సవాల ముగింపు క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పాత యాగశాలలో వేద మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య యజ్ఞ పరిసమాప్తిని సూచిస్తూ వేద పండితులు మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని వైభవంగా జరిపించారు. అనంతరం యాగశాలలో పూజించిన పవిత్ర జలాలతో దేవతామూర్తులకు, ఆలయ ప్రాంగణానికి సంప్రోక్షణ చేస్తూ శాంతి మార్జనము, ఆశీర్వచనం నిర్వహించారు. ఆలయంలో తెలిసీ తెలియక జరిగే దోషాల నివారణార్థం, లోక కళ్యాణార్థం ఈ పవిత్రోత్సవాలను ఆనవాయితీ ప్రకారం వైదికంగా నిర్వహించినట్లు వైదిక కమిటీ తెలిపింది. పూర్ణాహుతి కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఆలయ ఈఓ వి.కె. శీనానాయక్ దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానాచార్య వి. శివ ప్రసాద్ శర్మ, ప్రధాన అర్చకులు కోట ప్రసాద్, ఉప ప్రధాన అర్చకులు శంకర శాండిల్య, కోట రవి కుమార్, వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ ఆశీర్వచనం అందజేసి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలను బహూకరించారు. ?ఈ కార్యక్రమంలో దేవస్థాన ప్రత్యేక ఆహ్వానితులు వెలగపూడి శంకర బాబు, ఆలయ వైదిక కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నీటి విషయంలో చంద్రబాబు సర్కారు ‘అనంత’కు తీరని అన్యాయం.



అనంత పురం బ్యూరో ఆగస్టు 29 నేటి శుభోదయ సాగు, తాగునీటి విషయంలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో రానున్న రోజుల్లో అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతోందని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన సాగు, తాగునీటి పథకాలను నిర్లక్ష్యం చేస్తున్నారని, ప్రాజెక్టుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా చంద్రబాబు కనువిప్పు కలిగి మార్పు రాకపోతే అనంతపురం జిల్లా ఎడారిగా మారబోతోందని హెచ్చరించారు. శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ఏడాది 52 టీఎంసీల నీటిని ఇచ్చామని చెప్పుకుంటున్న ప్రభుత్వ పెద్దలు, అధికారులు.. ఈసారి పరిస్థితిని ముందే అంచనా వేయలేకపోయారా? లేదంటే చెరువు నిండిపోతే మాకేం అనుకున్నారా? అని ప్రకాష్ రెడ్డి ప్రశ్నించారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని, భవిష్యత్తులో వర్షాలు రాకపోవచ్చనే అంచనా ఉన్నప్పుడు గతేడాది వచ్చిన 52 టీఎంసీల నీటిని సద్వినియోగం చేసుకుని ఉండాల్సిందన్నారు. ఈ రోజు పరిస్థితి చూస్తే కాలువ గట్లపై పోలీసుల పహారా, రైతులు వేసుకున్న మోటార్లు, పైపులైన్ల తొలగింపు, రైతులపై దౌర్జన్యాలు, బెదిరింపులు కనిపిస్తున్నాయని ఆరోపించారు. కుప్పంలో చెరువులన్నీ నిండేదాకా అనంతపురం జిల్లాలో ఒక ఎకరాకు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి ఉండదన్నారు. “లైనింగ్ పేరుతో రూ.4 వేల కోట్ల దోపిడీ” కేవలం లైనింగ్ పేరుతో రూ.4 వేల కోట్లు లూటీ చేశారని ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. లైనింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత ప్రతి చెరువుకూ నీళ్లు ఇస్తామని చిత్తూరు జిల్లా రైతులకు చెప్పినా.. లైనింగ్ వేయడం అనేది మానవ తప్పిదమన్నారు. మరోవైపు అమరావతి పేరుతో పిట్టకథలు చెబుతూ వేల కోట్ల దోపిడీకి సీఎం చంద్రబాబు తెర తీశారని ఆరోపించారు. ‘కరువు మీద దోపిడీ చేస్తాడు. ప్రజల ఆశయాల మీద కూడా దోపిడీ చేస్తాడు. విభజించిన తర్వాత వెనుకబడిన ప్రాంతాలపైనా దోపిడీ చేస్తావు’ అని విమర్శించారు. హంద్రీ అన్నారు. ‘స్వయంగా ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో మాట్లాడుతూ పరిటాల సునీతమ్మా.. మా బతుకులను ఎండబెట్టింది. రెండేళ్లు చుక్క నీరు ఇవ్వకుండా డ్యాంను ఎండబెట్టావు కదా? ఆ పాపం నీది కాదా?’ అని ప్రశ్నించారు. ఇదే విషయంపై తమ జెడ్పీటీసీ సభ్యులు మారుతీప్రసాద్, చంద్రకుమార్, నాగార్జున జెడ్పీ సర్వసభ్య సమావేశంలో నిలదీశారని తెలిపారు. జీడిపలి “పీఏబీఆర్––పాపంపేట తాగునీటి పథకం ఏమైంది? పీఏబీఆర్ నుంచి పాపంపేట వరకు తాగునీరు అందించేందుకు రూ.90 కోట్లతో పథకానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారని ప్రకాష్ రెడ్డి తెలిపారు.

## స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ని సద్వినియోగం చేసుకోండి వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ూ×=– 2026లో భాగంగా ఈ నెల 29, 30 తేదీల్లో ప్రత్యేక ప్రచార దినాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. ప్రజలు తమ ఓటుకు సంబంధించిన సవరణలు, మార్పులు, నూతన ఓటర్ల నమోదుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ూ×=–2026లో భాగంగా ఇప్పటికే ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించామని తెలిపారు. ముసాయిదా జాబితాలో తమ పేరు, ఇంటి పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే, ప్రజలు ఈ ప్రత్యేక ప్రచార దినాలను వినియోగించుకొని వాటిని సవరించుకోవచ్చని చెప్పారు. భారత ఎన్నికల సంఘం సూచించిన 12 ధ్రువీకరణ పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని సంబంధిత ఆధారంగా సమర్పించి, ఓటర్ల జాబితాలో ఉన్న తప్పులను సరిచేసుకునే అవకాశం ఉందని కమిషనర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకారం ఇంటి పేరులో తప్పు ఉన్న కారణంగా జారీ చేసిన నోటీసుకు సంబంధించి హియరింగ్‌కు హాజరైన ఒక ఓటరు విచారణ ప్రక్రియను కమిషనర్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సదరు ఓటరు తన కుమారుడికి 19 సంవత్సరాల వయస్సు వచ్చినందున నూతన ఓటరుగా నమోదు చేయాలని కమిషనర్‌ను కోరారు. దీనిపై స్పందించిన కమిషనర్, ఈ ప్రత్యేక ప్రచార దినాలు కేవలం ఓటర్ల జాబితాలో సవరణలకు మాత్రమే కాకుండా, అర్హత కలిగిన నూతన ఓటర్లు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకునేందుకు కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఓటును బదిలీ చేయడం లేదా తొలగించడం చేయరాదని అధికారులను ఆదేశించారు. అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, ఓటర్ల నుంచి వచ్చే సవరణలు, అభ్యంతరాలు, నూతన ఓటర్ల దరఖాస్తులను స్వీకరించి, ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. ఓటర్ల జాబితాలోని వివరాలు ఖచ్చితంగా ఉండేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా అధికారులు వ్యవహరించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఏఈఆర్‌ఓ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ రాంబాబు, బిఎల్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు, వ్యాపారస్తులతో మాట్లాడిన మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి





అనంతపురం ఆగస్టు 29 నేటి శుభోదయ అనంతపురం నగర సమీపంలో ఉన్న పశువుల సంతను మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వారు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

అలాగే రైతులకు భోజనాలు వడ్డించి, వారితో మాట్లాడటం జరిగింది. వారి ఆనందాన్ని దగ్గరగా చూడడం నా అదృష్టం అని బల్లా యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె వ్యాపారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వారు నా దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రైతులకు భోజనాలు వడ్డించి, వారితోసమీపంలో ఉన్న పశువుల సంత ను మార్కెట్ యార్డ్ చైర్ పర్సంన మాట్లాడటం జరిగింది. వారి ఆనందాన్ని దగ్గరగా చూడడం నా అదృష్టం అని బలా పల్లవి తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు



విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– పరిశుభ్ర పరిమాణాలు పాటించకుండా నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని విజయవాడ నగర పాలక సంస్థ అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ అన్నారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39, 40, 41, 42వ శానిటరీ డివిజన్లలో హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లపై శనివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా నగరంలో పారిశుధ్య ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ూమీూ) డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో శానిటరీ సూపెర్వైసర్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా తిరుమల రెస్టారెంట్, బాలాజీ హోటల్, పాండు హోటల్, గుప్తా టిఫిన్ సెంటర్ తదితర హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. తనిఖీల్లో గుర్తించిన నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి రూ.4,000 జరిమానా విధించారు. ఈ తనిఖీల్లో శానిటరీ సూపర్‌వైజర్ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు, మెడికల్ ఆఫీసర్ ఆఫ్ హెల్త్ (ూమీూ) డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో శానిటరీ సూపెర్వైసర్ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా తిరుమల రెస్టారెంట్, బాలాజీ హోటల్, పాండు హోటల్, గుప్తా టిఫిన్ సెంటర్ తదితర హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాలను అధికారులు తనిఖీ చేశారు. తనిఖీలోఎస్.వి.ఎస్. శ్రీధర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఆదినారాయణ, వి. శ్రీనివాస్, జె. దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రధాన కూడళ్లలో 30 సీసీ కెమెరాల ఏర్పాటు.. నేరాల నియంత్రణే లక్ష్యం




మాచర్ల: ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 29 ; నేటి శుభోదయ పట్టణంలో ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తూ నేరాల నియంత్రణ కోసం ముమ్మర చర్యలు చేపడుతున్నట్లు మాచర్ల పట్టణ సీఐ నజీర్ బేగ్ తెలిపారు. పట్టణ ప్రజల సహకారంతో మాచర్లలోని అన్ని ప్రధాన కూడళ్లలో 30 సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ద్విచక్ర వాహనాల చోరీలను అరికట్టడంతో పాటు అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచేందుకు ఈ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ చర్యలు చేపడుతోందన్నారు. సీసీ కెమెరాల నిఘాతో అనుమానాస్పద కదలికలను గుర్తించి నేరాలను నియంత్రించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గొలుసుకట్టు యాప్‌లపై అప్రమత్తంగా ఉండాలి ఈ సందర్భంగా సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న గొలుసుకట్టు (చైన్ లింక్) స్కీమ్‌లు, యాప్‌ల పట్ల యువతతో పాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ నజీర్ బేగ్ హెచ్చరించారు. ఇటువంటి యాప్‌లు తొలుత కొంత డబ్బు ఇచ్చి ప్రజల్లో ఆశ కల్పిస్తాయని, అనంతరం పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టించేలా ప్రలోభాలకు గురిచేసి మోసాలకు పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద యాప్‌లు లేదా ఆర్థిక పథకాలపై పూర్తి సమాచారం తెలుసుకోకుండా డబ్బులు పెట్టవద్దని సూచించారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖతో ప్రతి ఒక్కరూ సహకరించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు

# వెటర్నరీ కాలనీలో వాకింగ్ ట్రాక్, జిమ్ ఏర్పాటు చేస్తాం

## యూత్-హాస్టల్ స్థలాన్ని కాలనీకే చెందేటట్లుగా ప్రభుత్వంలో చర్చిస్తా ఎమ్మెల్యే గద్దె

విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– తూర్పు లోని వెటర్నరీ కాలనీలో హస్టల్ భవనం స్థల సమస్యను పరిష్కరించడమే కాకుండా అక్కడ వాకింగ్ ట్రాక్, జిమ్ ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. శనివారం ఉదయం తూర్పు లోని 4వ డివిజన్ లో ఎమ్మెల్యే గద్దె పర్యటించారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిశీలించి వాటిని పరిష్కరించాల్సిందిగా ఆయా విభాగాల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం డివిజన్‌లో జరుగుతున్న టీడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమంలో పాల్గొని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఖాళీ స్థలాల్లో పార్కులు, జిమ్‌లు, వాకింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేసుకోవచ్చునని ప్రజలందరికీ ఉపయోగపడేలా ప్రత్యేకంగా జీవో తెచ్చామని తెలిపారు. వెటర్నరీ కాలనీలోని పార్కులోగల స్థలాన్ని గతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన 'యూత్ హాస్టల్' నిర్వహణకు కేటాయించారని, వెటర్నరీ కాలనీలోని ఈ స్థలం అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, క్రీడా శాఖా మంత్రి, ఎంపీ కేసినేని శివనాథ్ దృష్టికి తీసుకువెళ్ళి ఈ స్థలం కాలనీకి చెందేటట్లుగా చూస్తానని



ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. డివిజన్‌లో జరుగుతున్న టీడీపీ డోర్–టు–డోర్ కార్యక్రమం చాలా ఉత్సాహంగా జరుగుతుందని చెప్పారు. ఈ కాలనీలలోని అందరూ ఈ వెటర్నరీ కాలనీలోని వాకింగ్ ట్రాక్, జిమ్ కావాలని అడుగుతున్నారని, వాటి గురించి కూడ చర్యలు తీసుకుంటానని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత శాంతిభద్రతలు చాలా బాగున్నాయని ప్రజలు తమతో చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి సాంబశివరావు, యేర్నేని వేదవ్యాస్, పేరేపి ఈశ్వర్, కొర్రపాటి సురేంద్ర, కోడూరు ఆంజనేయ వాసు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, సుంకర రాజేష్, జాస్తి కృష్ణారావు, చనుమోలు సురేష్, మలినేని రంగప్రసాద్, బాపయ్య, కిలారు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# కేటాయించిన గోడపైనే పోస్టర్లు అంటించాలి,



విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– పోస్టర్ల కోసం ప్రత్యేక గోడ ఏర్పాటు చేశామని, కేటాయించిన గోడపైనే పోస్టర్లు అంటించాలి ఇతర ప్రాంతాల్లో పోస్టర్లు అంటిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శనివారం ఉదయం నగరంలోని మహాత్మా గాంధీ రోడ్, పంట కాలువ రోడ్డు, ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్, పటమట ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పోస్టర్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నప్పటికీ, నగరంలోని పలు ప్రాంతాల్లో పోస్టర్లు అంటిస్తున్నట్లు గుర్తించామని తెలిపారు. పోస్టర్లు అంటించే వారి కోసం నగరంలో ప్రత్యేకంగా ఒక గోడను కేటాయించాలని గతంలో అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలో పంట కాలువకు వెళ్లే మార్గంలో ఒక గోడను పోస్టర్ల కోసం కేటాయించినట్లు పట్టణ ప్రణాళిక అధికారులు కమిషనర్‌కు వివరించారు. ఈ గోడను "డెడికేటెడ్ వాల్ ఫర్ పోస్టర్స్"గా అమల్లోకి తీసుకురావాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. నగరంలో పోస్టర్లు అంటించదలచిన వారు కేవలం కేటాయించిన ప్రత్యేక గోడపైనే పోస్టర్లు అంటించాలని, ఇతర ప్రాంతాల్లో పోస్టర్లు అంటిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. అనంతరం ఆటోనగర్ గార్బేజ్ ట్రాన్స్‌ఫర్ స్టేషన్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారా లేదా అన్న విషయాన్ని పరిశీలించారు. వ్యర్థాలను సకాలంలో తరలిస్తున్నట్లు గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. పటమటలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. అన్న క్యాంటీన్ సేవలను మరింత మెరుగుపరిచి, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్యాంటీన్‌లో సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. అన్న క్యాంటీన్లను ప్రతిరోజూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే. షమీ, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇన్‌చార్జ్ డాక్టర్ గోపాల నాయక్, పర్యవేక్షణ ఇంజనీర్లు వి. చంద్రశేఖర్, కె.దుష్యంత్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యాభ్యాసానికి చేయూత.. రాజా శశాంక్‌కు రు.20 వేల సహాయం అందించిన బొండా రవితేజ




విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– మొగల్రాజపురం లోని ఎమ్మెల్యే ఇంటి వద్ద శనివారం 58వ డివిజన్‌కు చెందిన పిరియా అనిల్ కుమార్ తనయుడు పిరియా రాజా శశాంక్ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నేపథ్యంలో, విద్యాభ్యాసానికి అవసరమైన ఆర్థిక సహాయం అందజేస్తూ 20,000/– (ఇరవై వేల రూపాయలు)రా4 ద్వారా తెలుగుదేశం పార్టీ యువనాయకులు బొండా రవితేజ అందజేశారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తమ వంతు సహకారం అందిస్తున్నామని బొండా రవితేజ తెలిపారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు రవితేజ కు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు అండగా నిలుస్తూ, అవసరమైన వారికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన పేర్కొన్నారు

# సేవా కార్యక్రమాలతో ముందుకు దూసుకుపోతున్న మానవత స్వచ్ఛందసేవా సంస్థ విజయవాడ శాఖ

విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– మానవత స్వచ్ఛందసేవా సంస్థ విజయవాడ శాఖ వారు గవర్నర్ పేటలోని స్వాతంత్ర సమరయోధుల భవనంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. విజయవాడ అధ్యక్షులు నందిగాం రఘునాథం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రంగస్థల నటుడు కాటా మోహన రావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తొలుత ముక్కామల కీర్తనకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మానవత ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి దావులూరి సాంబశివరావు ఈ నెలలో జరిగిన సేవా కార్యక్రమాలను గురించి ప్రధాన నివేదికను సమర్పించారు. అలాగే వచ్చే నెలలో చేసే సేవా కార్యక్రమాల గురించి సాంబశివరావు వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పాపకు 5,000/– రూపాయలు, ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థికి 5000/– రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పగిడిపల్లి రాము మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా వృద్ధాశ్రమాలకు మెడికల్ పరికరాలను, వికలాంగులకు, నిరు పేదలకు ఆర్థిక సహాయాన్ని, వైద్య ఖర్చులను అందజేస్తున్నామని, పేద విద్యార్థులకు ల్యాప్ టాప్ లను, ఫీజులను, బుక్స్ ను అందజేస్తున్నామని, నిరు పేద కుటుంబాలకు చెందిన వారు ఎవరైనా చనిపోతే తమ సంస్థ ద్వారా ఉచితంగా మహాప్రస్థానం వాహనాన్ని




పంపిస్తున్నామని, దానితో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నామని తెలిపారు. అధ్యక్షులు నందిగాం రఘునాథం మాట్లాడుతూ ఎల్ నినో వల్ల ఏర్పడే ప్రకృతి వైపరీత్యాల వల్ల తీసుకోవాల్సిన పలు జాగ్రతలతో పాటు సలహాలను, సూచనలను అందజేశారు. అనంతరం ముఖ్య అతిథి కాటా మోహన రావు ను ఘనంగా సన్మానించారు. అలాగే అల్పాహారాన్ని అందజేసిన ఐ నాగరాజు కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కడియాల శాంతి, నాదెళ్ల సుమతి, చింతా రమాదేవి, సుంకర సుభాష్ చంద్రబోస్, జవ్వాజి శ్రీనివాసరావు, రవీంద్ర, యశోద, మేడిశెట్టి వెంకటేశ్వరరావు, ఎంవి బాబు, సత్యం హోటల్ శివ, నరసింహారావు, మానవత కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆరోగ్యంగా జీవించండి, ప్రమాదాల బారిన పడకండి: న్యాయ విజ్ఞాన సదస్సులో పగిడిపల్లి రాము

విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):– మండల న్యాయ సేవాధికార కమిటీ, విజయవాడ వారి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సును శనివారం గవర్నర్ పేటలో ప్యానెల్ లాయర్ పగిడిపల్లి రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా లాయర్ రాము మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, బయట తినే ఆహార పదార్థాలలో కల్తీలు ఎక్కువగా జరుగుతున్నాయని, ఈ కార్యక్రమంలో కాటా మోహన రావు, మానవతా శాఖ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు దావులూరి సాంబశివరావు, విజయవాడ శాఖ అధ్యక్షులు నందిగం రఘునాథం, కడియాల శాంతి, నాదెళ్ల సుమతి, చింతా రమాదేవి, సుంకర సుభాష్




చంద్రబోస్, జవ్వాజి శ్రీనివాసరావు, మానవత కుటుంబ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస చివరి శుక్రవారం- వచ్చే నెల 4న ఇంద్రకీలాద్రిపై 'సామూహిక వరలక్ష్మీ వ్రతాలు'

విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):- శ్రావణ మాసం ఆఖరి శుక్రవారమైన వచ్చే నెల 4వ తేదీన ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున మహా మండపం 6వ అంతస్తులో 'సామూహిక వరలక్ష్మీ వ్రతాలు' రెండు విడతలుగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వి.కె. శీనానాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ?భక్తుల సౌకర్యార్థం ఆర్జిత సేవా రూపంలో, అర్హులైన పేద మహిళల కోసం ఉచితంగా ఈ వ్రత పూజలను వేర్వేరు సమయాల్లో శాస్త్రోక్తంగా జరిపించనున్నారు. ?1. ఆర్జిత సేవా సామూహిక వరలక్ష్మీ వ్రతం (మొదటి విడత): 4వ తేదీ ఉదయం 7:00 గంటలకు. ?పూజా రుసుము: రూ. 1,500/- ?దర్శనం: ఈ ఆర్జిత సేవా టికెట్ పొందిన మహిళలకు రూ. 300/- క్యూ లైన్ మార్గం ద్వారా శ్రీ అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు. ?పూజా టికెట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికారిక 'మనమిత్ర' వాట్సాప్ సేవ ద్వారా సులభంగా ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. ?2. ఉచిత సామూహిక వరలక్ష్మీ వ్రతం (రెండవ విడత): 4వ తేదీ ఉదయం 9:30 గంటల నుండి. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలకు దేవస్థానం ఆధ్వర్యంలో ఉచితంగా వ్రతం నిర్వహించబడుతుంది.

అర్హులైన మహిళలు తమ తెల్ల రేషన్ కార్డు జిరాక్స్ కాపీతో రేపు సోమవారం ఉదయం 11:00 గంటల నుండి కొండ దిగువన అర్జున వీధిలో గల 'సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సెంటర్' లో దరఖాస్తు ఫారాలను పొందవచ్చునని ఈవో తెలిపారు. ఒక మహిళకు ఒక దరఖాస్తు మాత్రమే ఇవ్వబడుతుందని, ?పూర్తి చేసిన దరఖాస్తులను వచ్చే నెల 2వ తేదీ ఉదయం 11:00 గంటల లోపు తిరిగి అదే అర్జున వీధి సెంట్రల్ ఇన్ఫర్మేషన్ సెంటర్‌లో సమర్పించవలసి ఉంటుందని ఈవో పేర్కొన్నారు.?శ్రావణ మాసంలో శ్రీ దుర్గమ్మ సన్నిధిలో జరిగే ఈ విశేష వరలక్ష్మీ వ్రతంలో మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఈవో కోరారు. ఇతర సమగ్ర వివరాల కొరకు దేవస్థానం టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 9099 ను సంప్రదించవచ్చని తెలిపారు.

# సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేసిన ఎంపీ అంబికా

అనంత పురం ఆగస్టు 29 నేటి శుభోదయ అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 10 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.14,01,495/- విలువైన చెక్కులను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులు అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు ఎంపీ దృష్టికి తీసుకురావడంతో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారికి ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, తమ ఆరోగ్య పరిస్థితి ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం



అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమ కుటుంబాలకు ఎంతో తోడ్పాటుగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సహాయ కార్యక్రమాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# గుడివాడ ఆర్టీసీ డిపోలో డీపీటీవో తనిఖీ





గుడివాడ, ఆగష్టు 29 నేటి శుభోదయ : గుడివాడ ఆర్టీసీ బస్టాండ్, డిపో, గ్యారేజీని ఆర్టీసీ డిస్టిక్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కె.వెంకటేశ్వర్లు శనివారం తనిఖీ చేశారు. డిపోలోని బస్సుల నిర్వహణ, గ్యారేజీలో చేపడుతున్న పనులను పరిశీలించిన ఆయన బస్సుల మెరుగైన కండిషన్‌పై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం కొత్త బస్టాండ్ నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించిన డీపీటీవో పనులు నిర్దేశిత ప్రమాణాలతో, వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తర్వాత డిపో ఉద్యోగులు, సిబ్బందితో గేట్ మీటింగ్ నిర్వహించిన వెంకటేశ్వర్లు ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా బస్సుల కండిషన్‌పై నిరంతరం దృష్టి సారిస్తూ, చిన్నపాటి లోపాలను సైతం గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రైవర్లు, కండక్టర్లు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని స్పష్టం చేశారు. ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఆర్టీసీ లక్ష్యమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఉద్యోగులు ఎదుర్కొనే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని డీపీటీవో కె.వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్టీసీ డిపో మేనేజర్ ఏ.సత్యనారాయణ, డిపో అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కుటుంబ కలహాలతో ఉరివేసుకొని వ్యక్తి





చింతూరు, ఆగష్టు 28, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు ఏజన్సీలో వివాహేతర సంబంధం వ్యక్తి ఆత్మహత్యకు దారితీసింది. చింతూరు మండలం చట్టి గ్రామానికి చెందిన సోడే రాజ్ కుమార్ గత రాత్రి సుమారు 10 గంటల సమయంలో శబరి వంతెన సమీపంలో ఉన్న విద్యుత్ హెవీ లైన్ టవర్ కు ఉరివేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. రాజ్ కుమార్ కు పెళ్ళయి ముగ్గురు సంతాన ఉన్నారు. ఇతడు మరో మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. అయితే ఈ విషయంపై ఇంట్లో తరచూ గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. గత రాత్రి రాజ్ కుమార్ తన వివాహేతర సంబంధ మహిళను తన ఇంట్లో భార్య తో కలిసి జీవించేందుకు ఒప్పించే క్రమంలో ముదిరిన వివాదంతో రాజ్ కుమార్ మనస్తాపానికి గుర్రై రాత్రి 10 గంటల సమయంలో ఇంటి నుండి వెళ్లిపోయి ఉదయం ఉరివేసుకుని కనిపించినట్లు తెలిపారు. చింతూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'రైతును రాజు చేయడమే మా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం'

**- సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయడంలో అధికారులు నిరంతరం కృషి చేయాలి.. - కోరుకొండలో ఘనంగా 'ఆత్మ' కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన' - రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ**






కోరుకొండ, ఆగస్ట 29, నేటి శుభోదయ ప్రతినిధి(ఏ.కె); రైతులు సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించుకొని వ్యవసాయంలో అధిక లాభాలు సాధించాలని రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరిలు పిలుపునిచ్చారు. శనివారం కోరుకొండలోని శ్రీదేవి ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం – వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోరుకొండ బ్లాక్ పరిధిలోని కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాలకు సంబంధించి నిర్వహించిన 'ఆత్మ' కిసాన్ మేళా మరియు వ్యవసాయ ప్రదర్శన' కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ...రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, విత్తనం నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలోనూ రైతులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ, ఉ ద్యానవన శాఖల అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటించి, పంట తెగుళ్ల నివారణకు, అధిక దిగుబడులకు రైతులకు ఉచిత సలహాలు అందించాలని ఆదేశించారు. తెదేపా జిల్లా ఇంచార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ.... అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఁ కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహా రావు మాట్లాడుతూ, ఎల్ నీనో వర్షాభావ పరిస్థితి కి వరిలో ఆకునల్లి ఆశించి, ఆకులు ఎర్రబడితే, నివారణకు నీటిలో కరిగే గంధకం 3.0 మి. గ్రా . / లీటర్ నీటి కి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఎల్ నీనో కి పాటించ వలసిన జాగ్రత్తలు తెలిపారు. అధికారులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. డా. దయాల్ మాట్లాడుతూ, ఎల్ నీనో పరిస్థితులకు అనువైన రకాల ఎంపిక గురించి తెలిపారు. రత్నం, కంటే కేశవరావు, కటకం చలం, మాతా సీతారముడు, వ్యవసాయ శాఖ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# అమృతమూర్తి పల్లె ఉమా





అనంతపురం బ్యూరో ఆగస్టు 29 నేటి శుభోదయ వెనుకబడిన కరువు ప్రాంతం లో విద్యా సంస్థలు స్థాపించి లక్షలాది మంది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నతమైన అమృత మూర్తి పల్లె ఉమా .అలాంటి కోవాకు చెందిన వారిలో అరుదైన వ్యక్తిత్వమే స్వర్గీయ పల్లె ఉమ . ఒక సామాన్య గృహిణిగా జీవితాన్ని ప్రారంభించి కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే విద్యా సంస్థలు స్థాపించి లక్షలాది మంది పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే కాకుండా వెనుకబడిన నల్లమాడ ,పుట్టపర్తి నియోజవర్గం లో ప్రజలకు ఉన్నత సేవలు అందించారు. సమాజం పట్ల తనకున్న బాధ్యతను మరువకుండా అడుగులు వేసిన ఆమె సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు పల్లె ఉమా . ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం విద్యార్థులకు చేయూతనివ్వడం మహిళలకు భరోసా కల్పించడం.. పేద కుటుంబాల కష్టాలను తన కష్టాలుగా భావించడం ఆమె జీవితంలో భాగమయ్యాయి. కుటుంబానికి అండగా.. ప్రజలకు ఆత్మీయంగా విద్యావేత్తగా రాజకీయ వేత్తగా ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి రాజకీయ ప్రస్థానంలో పల్లె ఉమ పాత్ర ఎంతో ప్రత్యేకమైనది. కుటుంబ బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ భర్తకు నైతికంగా,ప్రజా జీవితంలో ఉన్న కుటుంబానికి వచ్చే ప్రతి బాధ్యతను తన బాధ్యతగానే స్వీకరించారు. మానసికంగా అండగా నిలిచారు. రాజకీయ జీవితంలో ప్రజలను కలుసుకోవడం, వారి సమస్యలను తెలుసుకోవడం, వారికి అందుబాటులో ఉండటం ఎంత ముఖ్యమో ఆమె కూడా అంతే ప్రాధాన్యత ఇచ్చారు. ప్రజా జీవితంలో ఉన్న కుటుంబానికి వచ్చే ప్రతి బాధ్యతను తన బాధ్యతగానే స్వీకరించారు.అనంతపురంలోని ప్రముఖ విద్యాసంస్థలైన బాలాజీ విద్యా సంస్థలు (ఎస్ బి ఈ ఎస్ ) నిర్వహణలో పల్లె ఉమ కీలక పాత్ర పోషించారు. ఆమె భర్త మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి 2014 నుంచి 2019 వరకు రాష్ట్ర ఐటీ, సమాచార , ఎన్ ఆర్ ఐ,తెలుగు స్కాలర్‌షిప్‌ల ద్వారా ప్రోత్సహించడం, అవసరమైన వారికి విద్యా వసతుల్లో సహకారం అందించడం వంటి పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే,పుట్టపర్తి నియోజవర్గం, సత్యసాయి జిల్లా. మనుమడు వియాన్, మనుమరాలు వన్షా పల్లె కుటుంబ సభ్యులు,బంధువులు ,మిత్రులు.

# ప్రజలందరిపై శ్రీ వీరాంజనేయ స్వామి వారి కరుణాకటాక్షాలు ఉండాలి

### -గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -దేవాదాయ శాఖ అధికారులు, ధర్మకర్తల కమిటీ సమన్వయంతో పనిచేయాలి



గుడివాడ, ఆగస్టు 29 నేటి శుభోదయ: గుడివాడ పట్టణం బంటుమిల్లి రోడ్డులో ఉన్న అత్యంత ప్రాచీన, చారిత్రక ప్రాశస్త్యం కలిగిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన నూతన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం సాయంత్రం ఘనంగా జరిగింది. దేవాదాయ శాఖ అధికారులు, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య ధర్మకర్త తుమ్మలపల్లి పరేష్‌తో పాటు నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రాము మరియు కూటమి నాయకులు అభినందించారు. ముందుగా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు ఆలయ వేద పండితులు వేద ఆశీర్వచనాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రాము శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యే రామును సత్కరించారు. అనంతరం నిర్వహించిన ప్రమాణ స్వీకార సభలో నూతన ధర్మకర్తల కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి, నిర్వహణ, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో దశాబ్దాల చరిత్ర, విశిష్ట ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానానికి భక్తులలో ఎంతో విశ్వాసం ఉందన్నారు. స్వామివారి ఆలయ పవిత్రతను, ప్రాచీన వైభవాన్ని కాపాడుతూ దేవస్థాన అభివృద్ధికి నూతన ధర్మకర్తల కమిటీ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఆలయ అభివృద్ధి అనేది కేవలం నిర్మాణాలు, మౌలిక వసతులకే పరిమితం కాకుండా భక్తులకు ఆధ్యాత్మిక ప్రశాంతత కలిగించేలా ఆలయ వాతావరణాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడం, ఆలయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షించడం కూడా ముఖ్యమని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా స్వామివారి ఉత్సవాల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై కమిటీ ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హామీ ఇచ్చారు. దేవస్థానం ఈవో యార్లగడ్డ అధ్యక్షులు పంద్రాజు సాంబశివరావు, టిడిపి సుష్మ, దేవాదాయ శాఖ అధికారులు, భక్తులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రామవరప్పాడు - నిడమానూరు మధ్య గుర్తు తెలియని మృతదేహం



గుడివాడ ప్రభుత్వ రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో రామవరప్పాడు - నిడమానూరు మధ్యగల, కిలోమీటర్ నెంబర్ 09/24-26 పోస్టుల మధ్య శుక్రవారం రాత్రి సమయంలోసుమారు 60 సంవత్సరము వయసు గల మగ వ్యక్తి ఏదో గుర్తు తెలియని రైలుబండి లోనుంచి పడిపోయి అక్కడికక్కడే మృతిచేందాడని తెలిపారు. మృతుని శరీరంపై తెల్లటి పంచి మరియు తెల్లటి ఫుల్ హాండ్స్ షర్టు మరియు తెల్లటి టవల్ ఉందన్నారు. మృతుని షర్ట్ జేపీలో గుంటూరు నుంచి విజయవాడ వరకు ట్రైన్ టికెట్ ఉందని, మృతుని ఆచూకీ తెలిసినవారు గుడివాడ రైల్వే పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఫోన్ నెంబర్ 9247585713,, 9989029379 నెంబర్ల వారికి తెలియచేయాలని కోరారు.

# రేషన్ షాపు డీలర్ల సమస్యలు పరిష్కరించి, ఆదుకోవాలి..'

### - కోరుకొండ తహాశీల్దార్ కు వినతిపత్రాన్ని సమర్పించిన మండల డీలర్ల అసోసియేషన్ సభ్యులు..





కోరుకొండ, ఆగస్టు 29, (నేటి శుభోదయ); కోరుకొండ మండల రేషన్ డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమకు ఇస్తున్న రూపాయి కమిషన్ ను మూడు రూపాయలకు పెంచసాలని, 65 సంవత్సరములు దాటిన వృద్ధులకు వికలాంగులకు డోర్ డెలివరీ పంపిణీ చేయుచున్నందున వాటికి అదనపు చార్జీలు ఇవ్వాలని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూ.ఆర్. కోడ్ విధానం సులభ తరం చేయాలని, డీలర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరుతూ మండల తహసిల్దార్ శ్రీమతి సునీతకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమకు ఇస్తున్న రూపాయి కమిషన్ ను మూడు రూపాయలకు పెంచసాలని, 65 సంవత్సరములు దాటిన వృద్ధులకు వికలాంగులకు డోర్ డెలివరీ పంపిణీ చేయుచున్నందున వాటికి అదనపు చార్జీలు ఇవ్వాలని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూ.ఆర్. కోడ్ విధానం సులభ తరం చేయాలని, డీలర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరుతూ మండల తహసిల్దార్ శ్రీమతి సునీతకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతా సీతారాముడు, కార్యదర్శి ఇండుగమెల్లి సత్యనారాయణ, తనకాల వెంకటరమణ, మండపాక సీతారాముడు, ఝాన్సీ, ప్రెసిడెంట్ మాతా సీతారాముడు, కార్యదర్శి ఇండుగమెల్లి సత్యనారాయణ, తనకాల వెంకటరమణ, మండపాక సీతారాముడు, ఝాన్సీ, డీలర్లు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తమకు ఇస్తున్న రూపాయి కమిషన్ ను మూడు రూపాయలకు పెంచసాలని, 65 సంవత్సరములు దాటిన వృద్ధులకు వికలాంగులకు డోర్ డెలివరీ పంపిణీ చేయుచున్నందున వాటికి అదనపు చార్జీలు ఇవ్వాలని, ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన క్యూ.ఆర్. కోడ్ విధానం సులభ తరం చేయాలని, డీలర్లకు ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని కోరుతూ మండల తహసిల్దార్ శ్రీమతి సునీతకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాతా సీతారాముడు, కార్యదర్శి ఇండుగమెల్లి సత్యనారాయణ, తనకాల వెంకటరమణ, మండపాక సీతారాముడు, ఝాన్సీ, విజయలక్ష్మి, వీరలక్ష్మి, మణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం!



తాడేపల్లిగూడెం, ఆగస్ట్ 29 (నేటి- శుభోదయ) స్థానిక డి. ఆర్. గోయెంకా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలుగు భాషా గొప్పతనాన్ని సామాన్యులకు అందించడంలో వ్యవహారిక భాష ఎంతో దోహదం చేసిందని అన్నారు. ప్రధాన అతిథి బంగార్రాజు తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు శాఖ అధిపతి సుంకర గోపాల్, తెలుగు అధ్యాపకులు రామచంద్రుడు మాట్లాడుతూ భాషా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు పది వేల రూపాయల విలువైన బహుమతులను ఈ సందర్భంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది,ˇ వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలుగు భాషా గొప్పతనాన్ని సామాన్యులకు అందించడంలో వ్యవహారిక భాష ఎంతో దోహదం చేసిందని అన్నారు. ప్రధాన అతిథి బంగార్రాజు తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు శాఖ అధిపతి సుంకర గోపాల్, తెలుగు అధ్యాపకులు రామచంద్రుడు మాట్లాడుతూ భాషా దినోత్సవ ప్రాముఖ్యాన్ని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ లో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు పది వేల రూపాయల విలువైన బహుమతులనుఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ శ్రీమన్నారాయణ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ వ్యవహారిక భాష కోసం గిడుగు రామమూర్తి చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు ఈ సందర్భంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకవిద్యార్థులు పాల్గొన్నారు.

# హామీ ఇచ్చిన విధంగా రెగ్యులరైజేషన్ చేయకపోతే కలెక్టరేట్లు ముట్టడిస్తామంటూ హెచ్చరిక



చింతూరు, ఆగష్టు 29, నేటి శుభోదయ ::: పోలవరం జిల్లా చింతూరు ఏజెన్సీలో ఔట్సోర్సింగ్ మెడికల్ ఉద్యోగులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. చింతూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి ర్యాలీగా రాజీవ్ గాంధీ విగ్రహం వరకు వచ్చి మానవహారం నిర్వహించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేశామని గుర్తు చేసుకుంటూ.. ఆ సేవలను గుర్తించి మాకు రెగ్యులర్ ఉద్యోగులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చాలీచాలని జీతాలతో నానా అవస్థలు పడుతున్నామంటూ ఆవాపోయారుతమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ రెగ్యులర్ చేయాలంటూ నినాదాలు చేశారు. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఎన్నో సేవలు చేశామని గుర్తు చేసుకుంటూ.. ఆ సేవలను గుర్తించి మాకు రెగ్యులర్ ఉద్యోగులు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. చాలీచాలని జీతాలతో నానా అవస్థలు పడుతున్నామంటూ ఆవాపోయారు.. గతంలో హామీ ఇచ్చినట్లుగా రెగ్యులర్జేషన్ చేయకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తామంటూ హెచ్చరించారు.

# కార్మిక నగర్ లో అనారోగ్యంతో బాధపడుతున్న కార్మికుడికి జనసేన నాయకులు ఆర్థిక చేయూత





,గుడివాడ, ఆగష్టు 29 నేటి శుభోదయ : పట్టణంలోని 26వ వార్డుకు చెందిన షేక్ చిన్న నాగూర్ వలి ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారని స్థానిక జనసేన పార్టీ మైనారిట వీ ఈ కార్యక్రమంలో పట్టణ జనసేన పార్టీ నాయకులు. కందికొండ దుర్గ, వంగలపూడి రాము, మహమ్మద్ తాహిర్ భాష, శీతాల రామకృష్ణ, సీతాల సుభాషిని, జడిమేను కనకదుర్గ, కొండపల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు..

# ఇంద్రకీలాద్రిపై భక్తులను పరవశింపజేసిన 'భక్తిరంజని' సంగీత విభావరి




విజయవాడ, ఆగస్టు 29 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "ధర్మపథం" కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం జరిగిన 'భక్తిరంజని' సంగీత కచేరి భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ? విజయవాడకు చెందిన శ్రీమతి వై. అనూరాధ బృందం సాయంత్రం 6:30 గంటల నుండి నిర్వహించిన ఈ గాన విభావరిలో గాయనీమణులు కుమారి కె. భూమిక, కుమారి ఎన్. రిషితలు తమ మధురమైన గాత్రంతో ఆలపించిన కీర్తనలు భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. ?ఈ సంగీత కార్యక్రమంలో శాస్త్రీయ సంగీత దిగ్గజాలు, వాగ్గేయకారుల ప్రసిద్ధ కీర్తనలను సుస్వరాలతో ఆలపించారు. తొలుత ముత్తుస్వామి దీక్షితార్ విరచిత ప్రసిద్ధ కీర్తన 'శ్రీ మహా గణపతిం భజేహం' తో వినాయక స్తుతి చేసి కచేరిని ప్రారంభించారు. ? జగన్మాత శ్రీ కనకదుర్గమ్మ వైభవాన్ని కీర్తిస్తూ 'చక్కని తల్లికి చాంగుభళా' కీర్తనను భక్తిభావంతో ఆలపించారు. ? తాళ్లపాక అన్నమాచార్యుల దివ్య సంకీర్తనలైన 'అదివో అల్లదివో శ్రీహరి వాసము', 'తిరు తిరు జవరాల', శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణ వైభవాన్ని చాటే 'పిడికిట తలంబ్రాల పెండ్లికూతురు' కీర్తనలను అత్యంత శ్రావ్యంగా గానం చేసి శ్రోతలను మంత్రముగ్ధులను చేశారు.?ఈ సంగీత కచేరికి వయొలిన్‌పై ఎస్. హర్షవర్ధన్, మృదంగంపై శ్రీమతి జగన్మోహిని చక్కని వాద్య సహకారాన్ని అందించి కచేరిని రక్తికట్టించారు. ?కార్యక్రమం అనంతరం ప్రతిభ కనబరిచిన కళాకారుల బృందాన్ని దేవస్థాన అధికారులు, వైదిక కమిటీ సభ్యులు, భక్తులు ప్రత్యేకంగా అభినందించారు. ఆలయ మర్యాదల ప్రకారం కళాకారులకు శ్రీ అమ్మవారి శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

# దోసకాయలపల్లి హాస్టల్‌లో విద్యార్థుల అస్వస్థత..!!

**- జిల్లా అధికారులతో ఫోన్లో సమీక్షించి, మెరుగైన చికిత్స అందించాలని ఆదేశించిన రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి.. - జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాలతో తక్షణ చర్యలు.. - డి.ఎం.అండ్.హెచ్.ఓ. డా. పి. కోమలి పర్యవేక్షణలో 24/7 వైద్య సేవలు.. పరిస్థితి నియంత్రణ.**






కోరుకొండ, ఆగస్టు 29, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలోని జి.ఎస్.హెచ్. జూనియర్ కళాశాల హాస్టల్‌లో శుక్రవారం కొంతమంది విద్యార్థులకు లూజ్ స్టూల్స్, కడుపు నొప్పి వంటి లక్షణాలు కనిపించాయి. ఈ ఘటనపై దోసకాయలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమాచారం అందించిన వెంటనే జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమై, తక్షణమే అవసరమైన వైద్య, పారిశుద్ధ్య, వ్యాధి నియంత్రణ చర్యలు చేపట్టిందనీ జిల్లా వైద్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి. కోమలి హాస్టల్‌ను స్వయంగా సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, తాగునీటి వనరులు, ఆహారం, పారిశుద్ధ్య ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. ఘటన నేపథ్యంలో నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియంత్రణ చర్యల్లో భాగంగా హాస్టల్‌లోని నీటి నిల్వ ట్యాంకులు, సంపులను శుభ్రపరచడం, తాగునీటి వ్యవస్థ నుంచి 04 నీటి నమూనాలను సేకరించి ఫై.పి.హెచ్.ఎల్. ల్యాబ్‌కు కల్చర్ పరీక్షల కోసం పంపించామని తెలియ చేశారు. 28 తేదీ న మిగిలి ఉన్న వండిన ఆహారాన్ని తొలగించి సురక్షితంగా పార వేయించామన్నారు. లక్షణాలు ఉన్న విద్యార్థులను ఇతర విద్యార్థుల నుంచి వేరు చేసి ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచామన్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలో ఉందని డా. పి. కోమలి తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఆరోగ్య శాఖ, ఇతర సమన్వయ శాఖల అధికారులు ్న చెందాల్సినపరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన అన్ని నివారణ, నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# దుర్గి మోడల్ స్కూల్‌లో ఘనంగా క్రీడా, తెలుగు భాషా దినోత్సవాలు



దుర్గి, ఆగస్టు 29:నేటి శుభోదయ పల్నాడు జిల్లా దుర్గి మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి చదువుతో పాటు క్రీడలు, మాతృభాషపై అవగాహన ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడతాయని పేర్కొన్నారు. తెలుగు భాషలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. క్రీడల్లో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవడతాయని పేర్కొన్నారు. తెలుగు భాషలో విద్యార్థులకు వివిధ అంశాలపై పోటీలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. క్రీడల్లో కూడా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేసి అభినందించారు

# హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణాలకే ప్రమాదం



గుడివాడ, ఆగష్టు 29 నేటి శుభోదయ : హెల్మెట్ పెట్టుకుని డ్రైవింగ్ చేయాలని హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే ఏదైనా ప్రమాదవశాత్తు బైక్ పై నుండి క్రిందపడినట్లయితే తలకు ఏదైనా బలమైన గాయం తగిలితే ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్. ఐ. నాగరాజు అన్నారు. శనివారం స్థానిక గాయత్రి విద్యాలయ డిగ్రీ కళాశాల విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయరాదని, రాంగ్ పార్కింగ్ కూడా చేయరాదని తెలియపరిచి గుడ్ సమారిటన్ మరియు పీఎం- రాహత్ గురించి తెలియచేశారు. ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు బాధితుడిని 60 నిమిషాలు లోపు హాస్పిటల్ నందు జాయిన్ చేసి బాధితుడి ప్రాణాలు కాపాడాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి ఎం రహత్ గురించి తెలియచేశారు. రోడ్డు ప్రమాద బాధితులకు 'పీఎం-రాహత్' వరం: రూ. 1.5 లక్షల వరకు ఉచిత వైద్యంలి లిసహాయం చేసిన 'రహ-వీర్'లకు రూ. 25వేలు నగదు బహుమతి ఉంటుందని, రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలు కాపాడేందుకు లికేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'పీఎం-రాహత్' పథకం మంచి వరమనే పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన ఎవరైనా సరే (పాదచారులు, వాహనదారులు, లేదా విదేశీయులు) గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో గరిష్టంగా రూ. 1.5 లక్షల వరకు వైద్య సహాయం అందుతుందని తెలిపారు. సహాయం అందించిన వ్యక్తిపై ఎటువంటి సివిల్ లేదా క్రిమినల్ చర్యలు తీసుకొనబడదు అని ఆసుపత్రికి ప్రమాద బాధితుడుని చేర్చిన తర్వాత ఆ వ్యక్తి వెళ్లిపోవచ్చును పోలీసులు ఎటువంటి ప్రశ్నలు అడగరు అని తెలియపరచి, సమస్యలు ఎదురైనప్పుడు డయల్ 112 కి కాల్ చేయాలనికోరారు. ఎస్. పి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు డి. ఎస్. పి. పాలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యాలయ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జగదీష్ టీచర్స్, గుడివాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# విశాఖ పోలీసుల భారీ రికవరీ మేళా.. రూ.1.10 కోట్లు!



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ ఆగస్టు : 29 జూలై నెలలో విశాఖ నగరంలో 106 ఆస్తి నేరాల కేసులు నమోదయ్యాయి. వీటిలో 91 కేసులను ఛేదించి 104 మంది నిందితులను అరెస్ట్ చేశాం.. వారి నుంచి మొత్తం రూ. 1.10 కోట్లకుపైగా విలువైన ఆస్తులను రికవరీ చేశాం. ఇందులో 491.62 గ్రాముల బంగారం, 1,645.6 గ్రాముల వెండి, రూ. 2.14 లక్షల నగదుతో పాటు 40 ద్విచక్ర వాహనాల . ఈ మేళాలో మరో 5 టివరకు లబ్ధిదారుల సంఖ్య 10,793కు చేరింది.. ౕంతో పాటు.. బాధితులకు వారి ఆస్తులను తిరిగి అందించే ప్రక్రియను కొనసాగిస్తున్నాం.

# పౌర హక్కులపై అవగాహనతో ఆత్మగౌరవంగా జీవించాలి

**డాక్టర్ కుక్కమూడి ప్రసాద్**





వెల్దుర్తి : ఆర్ సి ఇన్చార్జ్ ఆగస్టు 29 ; నేటి శుభోదయ వెల్దుర్తి: ప్రతి ఒక్కరూ పౌర హక్కులపై పూర్తి అవగాహన కలిగి, ఆత్మగౌరవంతో జీవించాలని పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ అన్నారు. వెల్దుర్తి మండలం కండ్లకుంట మాట్లాడారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులపై ప్రజలకు అవగాహ౦ తీసుకురాగా, వాటిపై సానుకూలంగా స్పందించిన ఆమె సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు, వెల్దుర్తి రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ మస్తాన్ వలి, వీఆర్వో కోటేశ్వరరావు, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

